నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కర్నూలు | నంద్యాల
సోమవారం | 15 ఏప్రిల్ 2024 పేజీలు 16

## నవభారత నిర్మాత... డా.బి.ఆర్.అంబేద్కర్


అంబేద్కర్ కు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ సృజన

- కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** నవభారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. ఆదివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని కర్నూలు నగరంలోని పాత బస్టాండ్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపార మేధావి, విద్యావంతులు అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, మిగతా 2లో


హగరి నదిలో ఇసుకను తోడేయడంతో రాళ్ళు తేలి గుట్టగా తలపిస్తున్న దృశ్యం

### హగరి వేదవతి నదిని తోడేస్తున్న
# ఇసుకాసురులు

- రాత్రి వేళలో అక్రమంగా వరసగా ట్రాక్టర్లలో తరలుతున్న ఇసుక
- మార్లమడికి చెక్‌పోస్టు వద్ద అధికారుల కళ్ళు కప్పి వెళ్తున్న వైనం
- చెక్‌పోస్టులో నామమాత్రంగా తనిఖీలు.. నిఘా లేదు
- లిక్కర్ ఒక్కటే కాదు ఇసుక మీద కూడా దృష్టి సారించండి

2లో

### మున్సిపల్ స్థలం రిజిస్ట్రేషన్‌పై
# "వైసీపీ ముద్ర"!

- తొలగిన ముసుగు... వైసీపీ కార్యాలయంలో జిపిఏ దారులు ప్రత్యక్షం
- అధికార వైసీపీ నేతలతో జీ హుజూర్
- కమిషనర్ ఫిర్యాదుపై సా...గుతున్న పోలీసు దర్యాప్తు
- ఎన్నికల వేళ చిక్కుల్లో వైసీపీ?

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల నడిబొడ్డులోని మున్సిపల్ స్థలం రిజిస్ట్రేషన్‌లో పాత్రదారులు, సూత్రదారుల ముసుగు తొలగింది. రూ. 50 కోట్ల విలువైన మున్సిపల్ స్థలం రిజిస్ట్రేషన్‌పై అధికార వైసీపీ ముద్ర పడింది. మున్సిపల్ స్థలం రిజిస్ట్రేషన్లపై మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసు దర్యాప్తు సా...గుతుంది. భూ సేకరణ యజమానుల నుంచి జిపిఏ పొందిన రఫి ఉల్లా ఖాన్ (రాయలసీమ చాంద్) ఆదివారం వైసీపీ కార్యాలయంలో ప్రత్యక్షమయ్యారు. సార్వత్రిక ఎన్నికల వేళ అధికార వైసీపీ చిక్కుల్లో చిక్కుకోనుంది. అధికార వైసీపీ నేతలతో జిపిఏ దారుడు చెట్టాపట్టా లేసుకొని తిరుగుతుండటం ప్రతిపక్ష పార్టీలకు ఎన్నికల్లో వజ్రాయుధంగా మారడం ఖాయంగా కనిపిస్తున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది. మిగతా 2లో


ప్లాట్లుగా రిజిస్ట్రేషన్ అయిన మున్సిపల్ స్థలం

### మహనీయుడు సంస్కరణలకు
# ఆద్యుడు అంబేద్కర్

- అంబేద్కర్ 133వ జయంతి


బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయం, బొమ్మలసత్రం ఆయన విగ్రహానికి పలువురు అధికారులు, రాజకీయ నేతలు, కుల సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలతో పాటు వివిధ సంఘాల నేతలు ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, డీఆర్వో పద్మజ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల్పరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ గొప్ప మహనీయుడని ఆయన ఆశయాలను మిగతా 6లో


బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న శిల్పా, ఇసాక్‌బాషా

### జగన్ డ్రామాలు
# ప్రజలు నమ్మరు ...

- డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి



మాట్లాడుతున్న కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్ :** ఎన్నికల సమయంలో జగన్ చేస్తున్న డ్రామాలని నమ్మే స్థితిలో ప్రజలు లేరని డోన్ ఎన్‌డిఏ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. డోన్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేఖరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ సానుభూతి కోసం పథక రచన చేయడం మినహా ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన ఏ కోశానా లేదని మండిపడ్డారు. తన తండ్రి చనిపోయిన సందర్భంలో కూడా ఆయన సానుభూతితో ముఖ్యమంత్రి కావాలని ప్రయత్నించిన ఘన చరిత్ర కలిగిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. గత ఎన్నికల్లో కోడి కత్తి వేటు, గొడ్డలి పోటుతో కొంత జనంలో సానుభూతి రావడం వల్ల అధికారంలోకి వచ్చాడని ఈ సారి కూడా అదే ఎత్తుగడ వేశాడని ఆరోపించారు. అయితే వారు ఊహించిన ఫలితం రాకపోవడంతో భవిష్యత్తులో మరో పథకం రచించే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. నాలుగైదు రోజుల క్రితం వైసిపి నేత శ్రీధర్ రెడ్డి త్వరలో సంచలనమైన సంఘటన జరుగుతుందని ఇది ఎన్నికల మూడ్ మొత్తాన్ని మిగతా 2లో

### కార్లను ఢీకొన్న లారీ...
## మూడు కార్లు ధ్వంసం
3లో..

### ఎండలు బాబోయ్..
## ఎండలు
8లో..

# సిఎం జగన్మోహన్ రెడ్డి పై దాడి హేయమైన చర్య

**రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ జయ భారత్ రెడ్డి**


ఇడమకంటి జయ భారత్ రెడ్డి

**నంద్యాల,టౌన్ మేజర్ న్యూస్ :** సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ ఇడమ కంటి జయ భారత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సబబు కాదన్నారు. దుండగులు ఉద్దేశపూర్వకంగా సీఎం వై.ఎస్.జగన్‌పై దాడిచేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌పై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## కార్యకర్తలతో మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి విస్తృత సమావేశం


కార్యకర్తలతో సమావేశమైన గంగుల ప్రభాకర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో మండలంలో వైకాపాకు మెజారిటీ వచ్చే విధంగా ప్రతినాయకుడు,కార్యకర్త కృషి చేయాలనిరాష్ట్రజలవనరులశాఖ సలహా మండలి సభ్యులు, మాజీ విప్ గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని ఓబులంపల్లి, అహోబిలం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రి చేసుకుందామని అలాగే మన ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నానిని మరొకసారి ఎమ్మెల్యేగా చేసుకుందామని మీరంతా మీ గ్రామాల్లో వైసీపీకి మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి జరిగిన మేలును ఇంటింటికి వెళ్లి వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు గజ్జల రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు


నివాళులు అర్పిస్తున్న సహకార సొసైటీ ఛైర్మెన్ తులసిరెడ్డి

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంత వేడుకలను మిడ్తూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. బుధవారం చింతలపల్లిలో ఆర్.వెంకటేశ్వరెడ్డి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, సంస్కరణలకు ఆధ్యుడని కొనియాడారు. నాగలూటి గ్రామంలో సర్పంచ్ ఉషారాణి, సహకార సొసైటీ ఛైర్మెన్ నాగతులసిరెడ్డి సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా జరిపారు. ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని నవభారత వికాసానికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో నడిచినప్పుడే అతనికి నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. మండలంలో పలు చోట్ల దళిత సంఘాలు, నాయకులు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి కొందరు ఏకంగా ట్రాక్టరులో ఆయన చిత్రపటాన్ని ఉంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నబిరసూల్, చిన్న పుల్లారెడ్డి, కరీం, సచివాలయ సిబ్బంది, సహకార సర్పంచ్ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాబలం చూసి ఓర్వలేకనే సీఎం జగన్ పై రాళ్ల దాడి : రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బస్సు యాత్రకు విశేషజనాకర్షణస్పందన చూసి ఓర్వలేకనే దుండగులు రాళ్లదాడి చేయడం పిరికిపంద చర్య అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి, బస్సు సంకల్పయాత్రకు వచ్చే జనాదరణ చూసి, రోజురోజుకు వైఎస్ఆర్సిపి పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి దుశ్చర్యకు పాల్పడడం హేయమైన చర్య కాదన్నారు. చేతనైతే ప్రజల్లో జనాదరణ పొందాలని ఇలా దౌర్జన్యాలకు పాల్పడితే ముఖ్యమంత్రి పై ఇంకా బలం పెరుగుతుందన్నారు.ప్రజాకర్షణ కళ నాయకుడిపై ఎన్ని అడ్డంకులు ఎన్ని కష్టాలు పెట్టినా అంతిమ విజయం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే ఆయన స్పష్టం చేశారు. జనాదరణ పొందాలే తప్ప ఇలాంటి చర్యలను ప్రోత్సహించరాదు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సేవాలాల్ అధ్యక్షులు గణేష్ రెడ్డి, వార్డు సభ్యులు పగడాల బాబు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**
అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండెపోగు చిన్నసుంకన్న అన్నారు. ఆదివారం నగరంలోని ధర్మపేట సర్కిల్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండెపోగు చిన్నసుంకన్న మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు


అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జడ్పిటిసి, నాయకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** 133వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆయా పార్టీల నాయకులు వారి పార్టీ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని పాతబస్టాండ్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జడ్పిటిసి సుంకన్న, మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ముత్యాల శైలజ, పెద్దన్న, నాయకంటి రాజు, సిద్దయ్య, ఎల్లకృష్ణ, దేవదానంలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్‌చిత్రపటానికి తహశీల్దార్ అనంతఆచారి, రెవెన్యూ సిబ్బంది ఘన నివాళులర్పించారు. వైకాపా కార్యాలయంలో జడ్పిటిసి సుంకన్నతోపాటు నియోజకవర్గ యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, శరభారెడ్డి, వైకాపా నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.టిడిపి కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎల్ ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్, సూదేపల్లి జయరాముడు, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎమ్మార్పిఎస్ మండల సీనియర్ నాయకులు నాయకంటి గిడ్డయ్య, మాజీ జడ్పిటిసి ఐజయ్యల ఆధ్వర్యంలో, బాలయోగి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మిప్రసూన ఆధ్వర్యంలో, మాలమహానాడు నాయకులు నూకల శీను, మాజీ సైనికుడు అంజి ఆధ్వర్యంలో పాతబస్టాండ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శ్రీరామ్‌రెడ్డి, పత్తికొండ మార్కెట్‌యార్డు డైరెక్టర్ గట్టు ఆరీఫ్, రాధాకృష్ణారెడ్డి, నరసాపురం కృష్ణారెడ్డి, పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడు, దేవదానం, పరమేష్, పెద్దఅయ్యస్వామి, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీజీ కుటుంబం మేలు కోరే వ్యక్తి డాక్టర్ ఇస్మాయిల్: టీజీ భరత్


మౌనం పాటిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** డాక్టర్ కెఎం.ఇస్మాయిల్ ఎప్పుడూ తమ టీజీ కుటుంబం మంచి కోరే వ్యక్తి అని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. డాక్టర్ ఇస్మాయిల్ వర్ధంతి సందర్భంగా ఎంపీ అభ్యర్థి నాగరాజు, టీడీపీ, జనసేన నేతలతో కలిసి టీజీ భరత్ ఇస్మాయిల్ సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ తమ కుటుంబానికి ఇస్మాయిల్‌తో ఎంతో అనుబంధం ఉందన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ విదేశాల నుంచి ఎంతో శ్రమపడి బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను ఇస్మాయిల్ తీసుకవచ్చారని టీజీ భరత్ గుర్తు చేసుకున్నారు. ఎప్పుడు తాము బాగుండాలనే ఆయన ఆలోచనలు ఉండేవన్నారు. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని వేరే విధంగా ఆలోచన వద్దన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్‌బాష, మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్‌అలీఖాన్, జనసేన ఇన్‌చార్జి అర్షద్, టీడీపీ నేలు అబ్దుల్‌రాజక్, జుబేర్‌అలీఖాన్, అడ్వకేట్లు రఫిక్, యూనుస్, బషీర్‌అహ్మద్, సద్దాం, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు


సాతనూరులో రక్తదాన శిబిరంను ఏర్పాటుచేసిన దృశ్యం

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఎంఆర్పియస్, కెవిపియస్, సర్పంచ్ అయ్యమ్మ ఆధ్వర్యంలో 133వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పేదరికంలో పుట్టి ఉన్నతమైన చదువులు అభ్యసించన వ్యక్తే డాక్టర్ అంబేర్ అన్నారు. భారతదేశంలో అత్యంత మేధావిగా భారత రాజ్యాంగ పితామహుడుగా కొనియాడబడుతున్నారు. అలాగే బడుగు, బహలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు.

**పెద్దభూంపల్లిలో:** కెవిపియస్ ఆధ్వర్యంలో పెద్దభూంపల్లి గ్రామంలో రామకోటి హనుమంతు, సిఐటియు నాయకులు రాముడు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు చేసుకున్నారు.

**సాతనూరులో రక్తదానం:** మండల పరిధిలోని సాతనూరు గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరంను నిర్వహించారు. దాదాపుగా 24మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని నజీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పియస్ నాయకులు దుర్గప్ప, నరసింహులు, సామెల్, ప్రకాష్, నర్సప్ప, చిదానంద, నరసింహులు, కెవిపియస్ నాయకులు శీను, సూరి, దేవదాసు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలో చేరిన ఆర్. లింగందిన్నెవాసులు


కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని సంజామల మండలం ఆర్. లింగందిన్నె గ్రామానికి చెందిన వైసీపీ కీలక నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. మద్దినేని రామానాయుడు, నాగేశ్వరరావు, సుబ్బనాయణ రెడ్డి, మారబోయిన లింగన్న, ముళ్ల బాష, కమ్మ జయరాముడు, కమ్మ ఆంజనేయులు, ప్రసాద్, కల్వటాల హుసేన్ బాష, రామయ్య, మద్దిరాల శీను, మద్దిరాల యర్రన్న, మేకల చెన్నకేశవ, గోపాల్, లింగన్న, సుబ్బరాయుడు, గొల్ల సుబ్బన్న, మహానంది, శ్రీనివాసులు తదితర 85 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ లింగందిన్నె గ్రామ సమస్యలను తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తీర్చేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. అంతేకాకుండా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రంలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీలో చేరిన వారందరికీ పార్టీలో సముచితస్థానం లభిస్తుందని తెలిపారు.

# కార్లను ఢీకొన్న లారీ.. మూడు కార్లు ధ్వంసం



**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** ముందు వెళ్లుతున్న మూడు కార్లను ఓ లారీ ఢీకొన్న సంఘటన ఆదివారం నగర శివారులో చోటు చేసుకుంది.ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు..నగరంలోని గుత్తి పెట్రోల్ ఫ్లైఓవర్ జాతీయ రహదారిలో బెంగళూరు నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న మూడు కార్లు ను వెనుకల నుండి వచ్చిన ఓలారీ ఢీకొని నగర శివారులోని జాతీయ రహదారిలో బీభత్సం సృష్టించిందని తెలిపారు.లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండి వాహనం నడపడం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు.ఈఘటనలోఎలాంటి ప్రాణప్రాయంజరగలేదని, మూడు కార్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారని, బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

సూర్య



# టిడిపి కుట్రతోనే జగన్మోహన్‌రెడ్డి పై రాళ్లతో దాడి

**వైసిపి నాయకులు ఖండన..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** విజయవాడ చరిత్రలోఎన్నడూలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శనివారం బస్సు యాత్ర రోడషో చేస్తుండగా ఇది ఓర్వలేని కొందరు ప్రతిపక్ష పార్టీలకుచెందిన టిడిపి గూండాలు కుట్రపన్ని జగన్ రెడ్డి పై రాళ్లతోదాడి చేయడం పిరికిపందచర్య. రాష్ట్ర వైసిపి యువనాయకులు వై. ప్రదీప్ రెడ్డి. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి.వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి. చంద్రశేఖర రెడ్డి రవిచంద్రారెడ్డిలు తీవ్రంగా ఖండించారు.ఆదివారం పెద్దకడుబూరు మండల పరిధిలోని నౌలకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య



మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలోపాల్గోఎక్కడికి వెళ్ళిన జనం నిరాజనం పలకడం వలన ఇది సహించని టిడిపి నాయకులు రాళ్లతో దాడులకు దిగుడం చాల సిగ్గు చేటు అని అన్నారు. జగనన్న ఎదుర్కొనే ధైర్యం లేక ఎన్డిఎ ఉమ్మడి ప్రతి పక్ష పార్టీలు కుమ్మక్కైఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తూన్నారని వారు విమర్శించారు. అలాగే వైయస్ జగన్మోహన్ రెడ్డి పై దాడి చేసిన వారిని గుర్తించి వేంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో వైసిపి నాయకులు కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్ట వలసి వస్తుందని వారు హెచ్చరించారు. సమావేశంలో వైసిపి నాయకులు రవిచంద్రారెడ్డి. నరేష్‌గౌడు. గ్రామ సర్పంచ్ పల్లవి. చంద్రశేఖర్‌రెడ్డి. మాజీఎంపిపిరఘురామ్. సర్పంచ్ రామాంజనేయులు.జామ్ మూకన్న. నరవ రాజశేఖర్ రెడ్డి. హనుమాపురం ఈరన్న. గజేంద్రరెడ్డి. శివరామిరెడ్డి. చిన్నకడుబూరు అంజి నయ్య. నౌలకల్ గ్రామానాయకులు డీలర్ అంజినయ్య. హనుమంతు. ఈడిగ నాగరాజు. పరమేశ్. వెంకటేశులు హనుమప్ప. డీలర్ ఖాసీం పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్.అంబేద్కర్



**నివాళులర్పిస్తున్న దృశ్యం**

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జనసేన తాలూకా నాయకులు ఇరిగెలరాంపుల్లారెడ్డి అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి కార్యక్రమ సందర్భంగా ఆదివారం ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రామపుల్లారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగల రామపుల్లారెడ్డి మాట్లాడుతూ 140 కోట్ల జనాభా ఈరోజు సుఖ సంతోషాలతో భద్రతతో జీవిస్తున్నామంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలితమే అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం భారతదేశ ప్రజల కోసం తన సర్వస్వాన్ని ధార పోసిన మహనీయుడని అన్నారు.ప్రతి ఒక్కరికి సమానంగా హక్కులు కల్పించి ఓటు హక్కు అనే ఆయుధాన్ని మనకు అందించారని ఆ ఓటు ద్వారా పనిచేసే నాయకులను అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో పౌరునికి ఓటు కంటే మించిన ఆయుధం లేదని ఓటు అనే ఆయుధంతో ప్రజలు తమ తలరాత తామే రాసుకోవాలని ఆకాంక్షించారు. ఆయన ఆశయాలను ఆదర్శాలను ప్రతి ఒక్కరు గౌరవించి ఆయన మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాలూకా జనసేన పార్టీ ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య, బూత్ కన్వీనర్ మాబు హుస్సేన్, బావి కాడి గుర్రప్ప ,రంగస్వామి, సజ్జల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నాడు కోడికత్తి డ్రామా నేడు గులకరాయి డ్రామా- మాజీ ఎమ్మెల్యే బీసీ



**పూలమాలతో బీసీని సత్కరిస్తున్న దృశ్యం**

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ఎన్నికలు రాగానే జగన్ మోహన్ రెడ్డి ముఠా ఓట్ల కోసం సింపతి డ్రామాలు మొదలుపెడుతుందని బనగానప ల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారంనాడు ప్రజాగ ళం కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె పట్టణంలోని పంచమపేటలో వారు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నాడు కోడికత్తి డ్రామా నేడు గులకరాయి డ్రామా ఆడుతూ ప్రజల్లో సింపతి కోసం ప్రయత్నిస్తున్నారని వారి డ్రామాలను ప్రజలు నమ్మరని తెలిపారు. రాష్ట్రంలో కరెంటు బిల్లులు దారుణంగా పెంచి ప్రజలను దోచుకుంటున్నాడని కరెంటు బిల్లులను ఇప్పటికే 9సార్లు పెంచిన అసమర్థ ప్రభుత్వమని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి శవ రాజకీయాలు చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు గంజహాళ్ళి బడేసాహెబ్ స్వాముల వారి మాస పూజలు



**గంజహాళ్ళి శ్రీశ్రీ బడేసాహెబ్ స్వాముల వారి జీవ సమాధి**

**గోనెగండ్ల ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంజహాళ్ళి గ్రామంలో వెలసి శ్రీశ్రీశ్రీ సద్గురు మహాత్మ బడేసాహెబ్ స్వాముల వారి 15వ తేదిన నెలపూజ మహొత్సవము నిర్వహిస్తున్నట్లు దర్గా ధర్మకర్త దర్గా పీఠాధిపతులు, దర్గా డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వారు తెలిపారు. నెల పూజ మహొత్స వంలో భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి కృపకు పాత్రులై ఆయురారోగ్య, ఐశ్వర్యములు పొందగలరని తెలిపారు. అలాగే మాసపూజ సందర్భంగా శ్రీ స్వాముల వారి జీవిత చరిత్ర ముఖ్య ఘట్టాలపై వచన- తత్వ సమేత కథానవంతి, భజన గీతాలు, భక్తి కీర్తనలు, భక్తి సంగీత విభావరి మరి యు కూచిపూడి నృత్యప్రదర్శనముల కార్యక్రమాలు సాయంత్రం 6గంటలకు నుండినిర్వహించబడుతాయినితెలిపారు.అలాగే ప్రతి గురువారం, అమావాస్య రోజులలోభక్తులకు అన్నదానము మరియు దర్గాలో పలు అభివృద్ధి కార్యక్ర మాలు జరుపబడును. శ్రీబడేసాహెబ్ స్వాముల వారి నెల ఉరుసు మహొత్స వంకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏపీఆర్టీసీ బస్సు సౌక ర్యం కల్పించారు. పోలీసులు గట్టిబదోబస్తు నిర్వహిస్తున్నట్లు సీఐ రామకృష్ణ య్య తెలిపారు. పూర్తి వివరాలకు ఎస్. మహబూబ్ భాష, 8985999786. సయ్యద్ చిన్న ముద్దుగోల్, అసిస్టెంట్ ఇంజనీర్, విద్యుత్ శాఖ, సెల్ 9666030606, 9492468786, షేక్ ఖాసింవలి సెల్: 9014323144 గల నెంబర్లును సంప్రదించాలని కోరారు.

# వైసీపీని గెలిపించండి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డిని,నంద్యాలఎంపిఅభ్యర్థి పోచా బ్రహ్మనందారెడ్డిని గెలిపించాలని గంగుల సారికారెడ్డి, గంగుల అవంతికారెడ్డిలుకోరారు.ఆదివారం మండలంలోని బ్రాహ్మణపల్లి,ఆవులపల్లె గ్రామాలలో గంగుల సారికారెడ్డి,నేలంపాడులో గంగుల అవంతికారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నియోజకవర్గ ఎమ్మెల్యే,నంద్యాల ఎంపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు,సర్పంచ్‌లు మహేశ్వరి, ప్రతాపరెడ్డి, గోవిందయ్య,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, వైసీపీ నాయకులు సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, వెంకటసుబ్బారెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,హరినాథరెడ్డి, జయరామిరెడ్డి, వెంకటన్న,రవి,రమణ,నాగేశ్వరరావు యాదవ్, శంకర్‌రెడ్డి,గుండుసాబ్,నారాయణ రెడ్డి పాల్గొన్నారు.



## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్..బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి



**పాములపాడు, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని కొనియాడారు.రాష్ట్రషాప్ ఛైర్మన్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని తుమ్మలూరు , పాములపాడు గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వం లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో ప్రజలు ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్, సచివాలయం జేఏసీ కన్వీనర్ టి ఎన్ ఆర్ నాగరాజు, మాజీ సర్పంచ్ విజయసింహారెడ్డి చౌడయ్య మున్నా జబ్బార్ మద్దూరుఎంపిటిసి బషీర్ అహ్మద్, వేంపెంట సొసైటీడైరెక్టర్ గోపాల్, కో ఆప్షన్ మెంబర్ ముర్తుజావలి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ మేధావి డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** విశ్వమేధావి మన అంబేద్కర్ అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.బాబురావు అన్నారు. ఆదివారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 133వ జయంతిని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికిపూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అన్నారు. అనంతరం పాతబస్టాండులోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కాంగ్రెస్ అభ్యర్థి పరిగెల మురళికిష్ణ, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు బతుకున్న, వెంకటరెడ్డి, సత్యనారాయణగుప్త, పోతుల శేఖర్, అనంతరత్నం, ప్రమీల, వెంకటసుజాత, వెంకటరాముడు, కొత్తపేట మున్నా, సుబ్రమణ్యం, ఖాజాహుసేన్, లలిత, ప్రదీప్‌యాదవ్, వెంకటలక్ష్మి, హైమావతి, సలోమీ పాల్గొన్నారు.



**నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు**

## పెద్దయమ్మనూరులో ఎంపీ పోచా,ఎమ్మెల్యే గంగుల నాని ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్ళగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలం పెద్దయమ్మనురు గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజెంద్రరెడ్డి(నాని), నంద్యాల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మనంద రెడ్డి పాల్గొన్నారు.గడప గడపకు తిరుగుతు ఫ్యాన్ గుర్తుకి ఓటు వెయాలని, వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి నీ చెయ్యాలని,ఎంపీ అభ్యర్థి పోచబ్రహ్మ నందరెడ్డికి ఒక ఓటు,తనకు ఒక ఓటు వెయాలని ఓటర్లను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజెంద్ర రెడ్డి అభ్యర్థించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పై జరిగిన దాడిని ఎంపీ ,ఎమ్మెల్యే ఖండించారు.ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్రసాగు నీటిపారుదల అభివృద్ధి సంఘం అధ్యక్షులు కర్రాగిరిజ, మండల పరిధిలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



**చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం**

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు మన నాయకుడు బీసీ జనార్ధన్ రెడ్డి సూచన మేరకు ఆదివారంనాడు కొలిమిగుండ్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మన భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ మహనీయుడు మన భారత జాతి కోసం బడుగు, బలహీనవర్గాల కోసం చేసిన సేవల్ని స్మరించుకొని నివాళులు అర్పించడమైనది. ఈ కార్యక్రమంలో శివరామిరెడ్డి, టైలర్ రాముడు, మందా విజయ్ కుమార్, నాగార్జున రెడ్డి, టైలర్ రాముడు, రత్నమయ్య, అంజి, వెంకట కృష్ణయ్య, దస్తగిరి, రామ్మోహన్, పెద్ద రంగయ్య, గిరి, జి. బాష, రామచద్రుడు, రమేష్ ,చిన్న కాంతన్న, మందా నారాయణ, ఆఫీస్ గోపాల్, మందా మరియు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయం..నగర పాలక సంస్థ కమిషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ అన్నారు. ఆదివారం నగరంలోని పాలక సంస్థ కార్యాలయంలో అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ సంధ్య, టీపీఆర్ఓ వెంకటలక్ష్మి, మేనేజర్ చిన్నరాముడు, రెవెన్యూ ఆఫీసర్ జునైద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఆర్ఐ మన్సూర్ పాల్గొన్నారు.

సూర్య



# వైసీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



పార్టీలో చేరుతున్న దృశ్యం

**కర్నూలురూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు మండలం సుంకేసుల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు వీరారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100కుటుంబాలు, 250మంది టీడీపీ కార్యకర్తలు వైసీపీలో చేరారు. కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ జగన్ చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ప్రజలు వైసీపీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరెడ్డి, సమరసింహారెడ్డి, బెస్త ఈరన్న, బగ్గిరెడ్డి, రమణ, వడ్డే వెంకటేష్, ఎల్లయ్య, సుందర్‌రాజ్, రమేష్, చింటూ, భవాని, చంద్ర, నాగేష్, మద్దీ, కృపన్న పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దాం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలురూరల్, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దామని కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు అహ్మద్‌అలీఖాన్ అన్నారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం నగరంలో జై భీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చసిన ర్యాలీని వారు ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేవలం దళితుల కోసమే కాకుండా అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోసం, మహిళల హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** డాక్టర్ అంబేద్కర్ జయంతిని ఆదివారం నగరంలోని పాతబస్టాండులో అంబేద్కర్ సర్కిల్ వద్ద ఘనంఆ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి.ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయమనోహరి, దళిత సంఘాల నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న కులవివక్షత, అంటరానితనంపై పోరాడిన ధీరోదాత్తుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని స్టాంటన్‌పురం బాపిస్ట చర్చి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 150బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘం నాయకులు రాజపూడి సుందర్‌రాజ్, ఆకెపోగు రాజారత్నం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసూం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు రాజశేకర్, పేరపోగు రమేష్, ఆర్.రమేష్, మోజేష్, అంజి, మనోజ్, జయకర్ పాల్గొన్నారు.

# జగనన్నపై పెరుగుతున్న ప్రజాదరణ ఓర్వలేకనే దాడులు

★ నిజాలు నిగ్గు తేలుతాయి

★ నీచ రాజకీయాలకు తెరలేపిన

ప్రతిపక్షం : బుట్టా మండిపాటు



నిరసన తెలుపుతున్న వైకాపా నాయకులు

**ఎమ్మిగనూరు ప్రతినిధి,మేజర్‌న్యూస్ :** సంక్షేమ ముఖ్యమంత్రిగా మంచి పేరు తెచ్చుకుని ప్రజల ముందుకు వస్తున్న జగనన్నకు బస్సు యాత్ర ప్రారంభం అయిన ప్రొద్దుటూరు నుండి ప్రజాధరణ చూసి ఓర్వలేని వారు రాళ్ళతో దాడులు చేయించే స్థాయికి దిగజారిపోయ్యారని ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక మండిపడ్డారు. ఆదివారం పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనాధరణ ఉన్న నాయకుడిగా ప్రజలకు మంచి చేసి ఉంటేనే ఓట్లు వెయ్యమని దమ్ముతో బస్సుయాత్ర చేపట్టి వస్తున్న నాయకుడు దేశంలోనే ఏకైక నాయకుడు జగనన్న ఒక్కడే అలాంటి నాయకుడిపై ఇంత నీచంగా దాడులు చేయించడం దారుణంగా ఉందన్నారు..జనాలు ఎక్కడ జగనన్న వస్తున్నారంటే అక్కడికి తండోపతండాలుగా స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని ఆది మింగుడు పడక కూటమి నేతలు నీచరాజకీయాలకు తెరలేపుకుంటున్నారని ఇలాంటి ప్రతి పక్షాన్ని చూస్తుంటే ఏమి మాట్లాడలో అంతుపట్టడం లేదని ఆమె ధ్వజమెత్తారు.నీచమైన రాజకీయాలు వైకాపా చెయ్యాల్సిన పని లేదని అలాంటి అలవాట్లు ఉన్న ఉన్న వారు ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడతారన్నారు. ఓటమి భయం ఉన్న వారికి మాత్రమే ఇలాంటివి సాధ్యం అవుతుందంటూ దుయ్యబట్టారు. ఈ దాడి ఎవరు చేశారన్నది పక్కన పెడితే నిజాలు బయటపడ్డ రోజు ఎవరు వెనుక ఉండి డ్రామాలు తెరకు ఎక్కిస్తున్నారన్న విషయం ప్రజలు గమనిస్తూనే ఉంటారని తగిన తీర్పు అలాంటి వారికి ఇచ్చేందుకు సిద్ధం అవుతారని గుర్తుంచుకుంటే మంచిదంటూ హితవు పలికారు. జగనన్నపై జరిగిన దాడిని ఎమ్మిగనూరు వైకాపా శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు వైకాపా నాయకులు, కార్యకర్తలు బయపడేది లేదన్నారు. జగనన్నపై జరిగిన దాడిని ఖండిస్తూ ప్లకార్డులతో పాటు నల్ల బ్యాడ్జీలను కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవలింగాయిత్, కుర్ని, శాప్‌నెట్ చైర్మన్లు రుద్రగౌడు, బుట్టాశారదమ్మ, మాచాని నాగ రాజు, బుట్టా నీలకంఠ, సునీల్‌కుమార్, సయ్యద్‌చాంద్‌బాషా, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కుల వ్యవస్థను కూల్చడమే... అంబేద్కర్ ఆశయం



బహిరంగ సభలో మాట్లాడుతున్న డాక్టర్ నాగన్న

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కులవ్యవస్థను పూర్తిగా నిర్మూలించి మనిషిని మనిషిగా చూడాలన్నదే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయమని, కులవ్యవస్థను కూల్చేందుకే అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పిస్తు రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ప్రముఖ వైద్యులు డాక్టన్ నాగన్న, సుదర్శన్, ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు రాబిన్‌సన్‌రాజు, మాల మహానాడు నాయకులు మల్లయ్య, సెరికల్చర్‌అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటస్వామి నాయక్‌లు అన్నారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని పాతబస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి మార్గదర్శి, దేశానికి దిశా నిర్దేశాలను సూచించిన మహోన్నతుడు, మనువాదుల సింహస్వప్నం, స్త్రీజాతి బానిస సంకెళ్ళను తె ంచిన యుగపురుషుడు అంబేద్కర్ అని అన్నారు. చిన్న తనం నుంచే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కుల వివక్షకు గురై పీడింపబడినప్పటికి పట్టుదలతో ప్రపంచ గర్వించదగ్గ స్థాయికి చేరుకున్న మహా మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. కుల వ్యవస్థను కూల్చి, దళిత జాతి అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో దళితులకు ప్రత్యేక స్థానం కల్పించిన మహోన్నతమైన వ్యక్తి, దళిత జాతి ముద్దుబిడ్డ అంబేద్కర్ అని అన్నారు. అనంతరం భారీ కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు దరగయ్య, నాగశేషులు, శీలం శేషు, బుజ్జన్న, కిష్టప్ప, సుధాకర్, బాలరాజు, వెంకటరమణ, పుల్లయ్య, జవహర్ నాయక్, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ సృష్టికర్త అయిన డా. బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని మహానంది వ్యవసాయ కళాశాలలో ప్రిన్సిపల్ డా. జయలక్ష్మి, ఓఎస్‌డి డా. విజయభాస్కర్‌ల ఆధ్వర్యంలో, మహానంది తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గాజులపల్లెలో, తిమ్మాపురం బిసి సంఘం నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు అంబేద్కర్ అందించిన సేవల గురించి కొనియాడారు. అందరికి సమాన హక్కుల కోసం మహిళల హక్కుల కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన జీవితం నుంచి అందరూ స్ఫూర్తిని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. వెంకటేష్ బాబు, డా. శ్రీనివాసరెడ్డి, డా. కవిత, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుడు సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్



బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేస్తున్న అభిరుచి మధు



టీడీపీ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎన్ఎండి ఫరూక్, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఒక వర్గం కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. కుల నిర్మూలనకు విశేషంగా కృషి చేశారన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న గోకుల్ కృష్ణారెడ్డి

**వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో :** అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకుని నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రమణ్యం, దేశం సుధాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ అనిల్, మునెయ్య, రవికుమార్, జయప్రకాశ్‌రెడ్డి, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి టీడీపీ ఎమెల్యే అభ్యర్థి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోకుల్‌కృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతలమోహన్‌రావు, అధ్యక్షులు చింతలయ్యలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఊకొట్టు వాసు, బాలకృష్ణ, సలాం, రియాజ్, హుసేన్‌బాషా, అహమ్మద్ హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ పార్టీ కార్యాలయంలో :** పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ నంద్యాల కో ఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగన్న, జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి, స్వాతి, బాలమునీ, కౌట్టె చంద్ర, ఉపేంద్రరెడ్డి, శివసాయి, నాగమద్దిలేటి, సుబ్బారావు, ఈశ్వర్, మధుగోపాల్, నాగేంద్రబాబు, ప్రశాంత్, రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

**సమరసత సేవా ఫౌండేషన్ :** సమరసత సేవా ఫౌండేషన్ నగర కన్వీనర్ చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో బొమ్మలసత్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నేతలు

**ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం :** ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బొమ్మలసత్రంలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు సుబ్బన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, జిల్లా నాయకులు రాజశేఖర్, వెంక టేశ్వర్లు, రామదాసు, పీఈటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**బీటీఎఫ్ ఆధ్వర్యంలో :** బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ వ్యవస్థాపకులు జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు. ఈకార్యక్రమంలో జయపాల్, సంజీవ్‌కుమార్, రాజశేఖర్, మౌలిబాషా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

